ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 5 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6

## రబీలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి కలెక్టర్



కామారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 04 రబీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో పౌరసరఫరాలు, సహకార శాఖాధికారులు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. వరి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించి, ఇప్పటి వరకు 33 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయి అన్నారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా**

**నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి**

**సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.**






**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4.** రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు ..మిగతా 2లో

# మెడికల్ కళాశాలలో జరిగిన అక్రమ నియామకాలను వెంటనే రద్దు చేయాలి

**ఎస్ఎఫ్ఐ, బీవీఎం, జివిఎస్, బి డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ముట్టడి**

**అడ్డుకున్న పోలీసులు కళాశాల ముందు విద్యార్థి సంఘాల నాయకుల బైఠాయింపు**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4. కామారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇటీవల భర్తీ చేసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియామకాలలో అవకతవకలు జరిగాయని అక్రమ నియామకాలు చేశారని వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి మెడికల్ కళాశాలలో విద్యార్థి సంఘాల నాయకులు ముట్టడించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కళాశాల ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో చేసిన ఉద్యోగ నియామకాల్లో పూర్తిగా అక్రమ నియామకాలు చేశారని అన్నారు. ఇదే విషయమై గతంలో అప్లై చేసుకున్న నిరుద్యోగులు కలెక్టర్ను, ఎస్సీ, ఎస్టీ కమిషన్ కలిసి పిర్యాదు చేశారు. దింతో ..మిగతా 2లో






## మెడికల్ కళాశాలలో జరిగిన అక్రమ నియామకాలను వెంటనే రద్దు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఎస్సీ, ఎస్టి కమిషన్ అధికారులు నోటీసులు ఇచ్చారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం కొత్త నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తులు మళ్లీ స్వీకరించాల్సి ఉండగా పాత నోటిఫికేషన్ నుంచి స్వీకరించిన దరఖాస్తుల ద్వారానే స్వీకరించారు.దింతో అర్హులైన వారికి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులకు అన్యాయం జరిగిందనీ, ఈ నియమకలలో సైతం నిబంధనలు బేకాతర్ చేశారు. నియామక పత్రాలు అందించి మెరిట్ లిస్టు వేయడం పై జిల్లా ఉన్నత అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ నిరుద్యోగులకు సమాధానం ఇవ్వాలన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు కొన్ని సర్టిఫికెట్ కు సంబంధించి మార్పులు చేర్పులు చేశారని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. వాటిపై సమగ్ర విచారణ జరిపి ప్రస్తుతం ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరి ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల బంధువులను నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్నారు. ప్రస్తుతం ఉద్యోగాలు పొందిన వారి నుండి లక్షలాది డబ్బులను తీసుకొని ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. మరి మరికొందరి దగ్గర డబ్బులు తీసుకొని మధ్యవర్తుల ద్వారా రిటర్న్ ఇవ్వడం జరిగిందన్నారు.న్యాయపరంగా అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా డబ్బులు ఎక్కువ ఇచ్చేవారికి ఉద్యోగాలు ఇస్తామని ఫోన్ల ద్వారా సంప్రదించారని కామారెడ్డి మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వాహకులు పై ఆరోపిస్తున్నారు.ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేసి విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.అక్రమ నియమకులపై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని, కళాశాల ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసి ఏజెన్సీ రద్దు చేసే వరకు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీవీయం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ చౌహన్, బిడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేందర్ , నిమ్మ సురేష్ ,మణికంఠ ,అర్బస్ ఖాన్, ప్రభాకర్, మణికంఠ, రాహుల్ ,శివ ,శ్రావణ్, అజయ్ తదితర విద్యా సంఘ నాయకులు పాల్గొన్నారు.



## రెంజల్ ఎస్సైని సన్మానించిన సాటాపూర్ గ్రామస్తులు

**రెంజల్, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామస్తులు ఇటీవల బదిలీపై వచ్చి రెంజల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే చంద్రమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రమోహన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా మండల ప్రజలు అందరూ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లచ్చావార్ నితిన్,కుర్మా సాయిలు,ప్రేమ్ కుమార్, రాజు, ముజామ్మిల్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని 578 రేషన్ దుకాణాలకు 5571.80 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరాకు గాను, 5,527.04 (99.2%) మెట్రిక్ టన్నుల సన్న బియ్యం జిల్లాలోని చౌక ధరల దుకాణాలకు సరఫరా చేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపంపిణీ నిరుపేద లబ్ధిదారుని ఇంటిలో భోజనం చేయదానికి ప్రజా ప్రతినిధులు, అధికారులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజాపంపిణీ ద్వారా పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 15 వ తేదీ లోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4.** యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌర సరఫరాలు, సహకార శాఖాధికారులు, వ్యవసాయం, మార్కెటింగ్, గ్రామీణాభి వృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి వరకు 33 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వరి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించడం జరిగిందని, ఇప్పటి వరకు 686 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. మిగతా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అవసరమైన టార్పాలిన్, తూకం మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, క్యాలీ పర్స్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యంను ఆయా మిల్లులకు తరలించాలని తెలిపారు. అకాల వర్షాల వలన రైతులకు ఇబ్బందులు తేలెత్తకుండా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో 15 జొన్నలు కోనుగోళ్లకు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రభుత్వ అనుమతులు రాగానే జొన్న పంట కొనుగోళ్ల ప్రారంభించాలని తెలిపారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు కేంద్రాలకు టార్పాలిన్, తేమ కొలిచే యంత్రాలు, క్యాలీ పర్స్, తూకం యంత్రాలను సరఫరా చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, పౌరసరఫరాల సమస్త సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ కార్యదర్శిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యే

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ను ఎంపీ అర్వింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుక్రవారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పట్టణాల అభివృద్ధి, పురోగతిపై చర్చించారు. వారివెంట జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జ్యోతీలక్ష్మణ్, బీజేపీ సీనియర్ నాయకుడు మోరేపల్లి సత్యనారాయణ తదితరులున్నారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ నగరంలోని 6వ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం కేసులో శుక్రవారం ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ సౌత్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.సురేష్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం 6వ టౌ న్ పరిధిలోని అక్బర్ కాలనీ (కెనాల్ కట్ట) లో సయ్యద్ పాష అతని కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. అతనికి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు. ఇద్దరు కూతుర్లు కూడా అతని ఇంటి పక్కనే అక్బర్ కాలనీలో నివసిస్తూ ఉంటారు. సయ్యద్ పా ష అతని కుమార్తె బిడ్డ (మనవరాలు) ఉస్మా తో వాళ్ళ ఇంటి పక్కన నివసిస్తున్నసోయల్ ఖాన్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఈనెల 2న సోహెల్ వాళ్ళ ఇంటికి సయ్యద్ పాష అతని భార్య రజియా వెళ్లి అడిగారు. సోహెల్ వాళ్ళ తల్లి రెహనా బేగం ,చెల్లెలు సుహానా బేగం ఇద్దరు కలిసి సయ్యద్ పాష ను,భార్య రజియను కొట్టారు. తిరిగి సాయంత్రం జరిగిన గొడవను మనసులో పెట్టుకొని ఆరిఫ్ ఖాన్,అతని భార్య రెహనా బేగం,కూతురు సుహానా బేగం,కొడుకు సోహెల్ ఖాన్,బామ్మర్ది షేక్ పర్వేజ్ వీరందరూ కలిసి సయ్యద్ పాషా వాళ్ళ ఇంటి మీద దాడి చేసి



సయ్యద్ పాష అల్లుడైనటువంటి షేక్ గౌస్ ని, ఆరిఫ్ ఖాన్ తన వెంట ఇంట్లో నుంచి తీసుకొచ్చిన కత్తితో తో పొడిచాడు. సోహెల్, పర్వేజ్,రెహనా బేగం,సుహానా బేగం కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో షేక్ గౌస్ తో పాటు పరానా బేగం ,సయ్యద్ ఫయాజ్ లకు కూడా గాయాలయ్యాయి. సయ్యద్ పాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులు ఆరిఫ్ ఖాన్,సోయల్ ఖాన్,షేక్ పర్వేజ్ లను పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# రైతులకు తప్పనిసరిగా రసీదులు అందించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన.

### ధాన్యం సేకరణ వివరాలను పక్కాగా నమోదు చేయాలి.





**రెంజల్, ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే వారికి తప్పనిసరిగా రసీదులు అందించాలని అన్నారు. రెంజల్ మండలం దూపల్లి, దండిగుట్ట, రెంజల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ప్రతిరోజు ఎంత పరిమాణంలో వరి ధాన్యం సేకరిస్తున్నారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం రైస్ మిల్లులకు పంపించారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లలో విధిగా వివరాలు రాయాలని, రైతులకు కూడా ధాన్యం రకం, ఎంత పరిమాణంలో వారి నుండి ధాన్యం సేకరించారు తదితర వివరాలతో కూడిన రసీదు ఇవ్వాలని ఆదేశించారు. ట్రక్ షీట్లు వచ్చిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని అన్నారు. ప్రతి కేంద్రంలో సరిపడా గన్ని బ్యాగులు, గ్రెయిన్ క్యాలీపర్లు, మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సీజన్ లోనే తొలిసారి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఐకేపీ మహిళా సంఘాలకు ధాన్యం సేకరణ ప్రక్రియలో సహకారం అందించాలని సొసైటీల సీఈఓ లకు సూచించారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ త్వరత్వరగా జరగాలని, హమాలీల కొరత, లారీల కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. ధాన్యం తూకంలో తేడాలు లేకుండా పారదర్శకత పాటించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆవరణలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపరిచిన ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పూర్తిస్థాయి మద్దతు ధర పొందాలని అన్నారు. రబీ సీజన్ ధాన్యం సేకరణ కోసం ఈసారి జిల్లాలో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 100 వరకు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. వరి కోతలు పూర్తయ్యి, ధాన్యం దిగుబడులు రావడం ప్రారంభం అవుతున్న విధంగా ఆయా ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈసారి సుమారు యాభై శాతం వరకు కేంద్రాలను ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు తెచ్చిన ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే, వెంటనే తూకం జరిపి, నిర్దేశిత రైస్ మిల్లులకు పంపడం జరుగుతోందని అన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, డీపీఎం సాయిలు, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఆర్ఐ రవి కుమార్,ఐకేపీ ఏపీఎం చిన్నయ్య, సొసైటి చైర్మన్ మోహినూద్దిన్, మహిళా సంఘాల అధ్యక్షులు లక్ష్మి,మాధవి, లక్ష్మి ప్రియా, పావని, రైతులుతదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు మానుకో

### కేటీఆర్ పై మండి పాటు..!

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ముఖ్యమంత్రి పై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని శుక్రవారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి హెచ్చరించారు.ముఖ్యమంత్రిని పట్టుకొని పాలేరు అనడం దొరహంకారానికి నిదర్శనమని అన్నారు. దొరల బుద్ధిని పోనిచ్చుకోవడం లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని, అక్రమాలకు పాల్పడితేనే గత 15 నెలల క్రితం ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టిన,మీరు ప్రజలలో తిరగడం సిగ్గుచేటు చేసిన తప్పులను సరిదిద్దుకొని, ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తూ, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. మీరు ఇలా గానే మాట్లాడితే రేవంత్ సైన్యం మీకు సరైన గుణపాఠం చెప్పక తప్పదని పత్రిక ముఖంగా హెచ్చరించారు.**




# టిజిపిఎస్సి గ్రూప్ వన్ రిజల్ట్‌లో స్టేట్ 67వ ర్యాంకు సాధించిన మాచారెడ్డి మండల వాసి

**మాచారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 4** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసినటువంటి టిజి పిఎస్సి గ్రూప్ వన్ రిజల్ట్ లో మాచారెడ్డి మండల వాసి 67వ ర్యాంక్ ను సాధించారు. గ్రూప్ 1.లో స్టేట్ 67వ ర్యాంకు సాధించిన చిన్న లచ్చ పేట కు చెందిన బుస ఉదయ్ కిరణ్ ను కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి శుక్రవారం మాచారెడ్డి మండలంలో గజ్యానాయక్ తండ రైతు వేదికలో సన్మానించరు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల తాసిల్దార్, ఎంపీడీవో, బిజెపి మండల అధ్యక్షులు సురేష్, నర్సింలు, బాలచంద్రం, హారిక, స్వామి గౌడ్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిపురుగు, ఊస తిరుగుడుతో రైతుల ఆవేదన

### నకిలీ విత్తనాలతో మోసం,

### ప్రభుత్వం ఆదుకోవాలని విన్నపం



రైతు గడ్డమీది స్వామి



కౌలు రైతు దొమ్మాట శ్రీనివాస్



**రాజంపేట ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పంట పొలాలను ముగిపురుగు, ఊస తిరుగుడు తెగుళ్లు చుట్టుముట్టాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. గడ్డమీది స్వామి అనే రైతు తన 5 ఎకరాల వరి పంటపై రెండుసార్లు మందు పిచికారీ చేసినప్పటికీ, తెగుళ్లు తగ్గలేదని, దిగుబడి రాక పెట్టుబడి కూడా వెనక్కి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా, దొమ్మాట శ్రీనివాస్ అనే కౌలు రైతు తన 2 ఎకరాల పంటకు తెగులు తగిలి నష్టపోతున్నామని చెప్పారు. రైతులు నకిలీ విత్తనాలు, సరైన సూచనలు లేని మందులతో మోసపోతున్నారని ఆరోపిస్తున్నారు. ఫర్టిలైజర్ షాపుల్లో ఇచ్చిన మందులు వాడినా తెగుళ్లు తగ్గడం లేదని, వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఆఫీసుల్లో కూర్చోవడం తప్ప, మా పొలాలను పరిశీలించి సూచనలు ఇచ్చే వారు ఎవరూ లేరు" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతే రాజు" అనే నినాదం పేరుకే పరిమితమైందని, తమను ఆదుకునే నాధుడు ఎవరని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి, తగిన సూచనలు, సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు. నకిలీ విత్తనాలతో మోసపోతున్న రైతులకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం, పంట నష్ట పరిహారం అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. “పంట పొలాలను కాపాడుకునే బాధ్యత ఎవరిది?” అని రైతులు నిలదీస్తున్నారు.



## వ్యవసాయ యంత్రాలను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 04.** శుక్రవారం గుజరాత్ లో రాజ్ కోట్ లో రొటో కింగ్ మరియు దర్తి కంపెనీ వ్యవసాయా నికి సంబదించిన పలు యంత్రాలను రోటివేటర్ స్పీడారు కట్టార్ లను పరిశీలించిన తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ జనరల్ మేనేజర్ యూనుస్ పాల్గొన్నారు.



### ఆకట్టుకున్న విద్యార్థుల

## రామ మందిరం ప్రాజెక్టు

**విద్యార్థులను అభినందించిన ఎంఈఓ**

**పిట్లం ఏప్రిల్ 04( ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని రిచ్ మైండ్ స్కూల్ 7వ తరగతి విద్యార్థులు తయారు చేసిన అయోధ్య రామ మందిర నిర్మాణం ఆకట్టుకుంది. హిందూ సనాతన ధర్మం యొక్క ప్రాముఖ్యత అయోధ్య రామ మందిర్ గురించి నిర్మాణం చేయమని పాఠశాల యాజమాన్యం ఇచ్చిన టాస్కో భాగంగా విద్యార్థులు రామ మందిరం తయారు చేశారు.వారు తయారు చేసిన ఈమందిరం అయోధ్య మందిరం చూసినట్లే ఉందని పలువురు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన ఈ రామ మందిరంను మండల విద్యశాఖ అధికారి దేవిసింగ్ కి బహుమతిగా పాఠశాల యాజమాన్యం అందించింది. దీంతో ఎంఈవో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఎంఈవో దేవిసింగ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి ప్రాజెక్టులు మరెన్నో తయారు చేయాలని ఆకాంక్షించారు.టాస్క్ ఇచ్చిన రెండు రోజుల్లోనే రామ మందిరం తయారు చేయడం తమకు ఆనందాన్ని ఇచ్చిందని రిచ్ మైండ్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**నాగిరెడ్డిపేట్ ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలం లోని మెల్లకుంట తండాలో విద్యుత్ శాఖతో ఆవు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు మూడ్ లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆ గ్రామ శివారులో ఎస్ఎస్2 ట్రాన్స్ఫార్మర్ ఎర్తింగ్ వైర్ వద్ద ఆవు మేతమేసుకుంటూ వెళ్ళిన క్రమంలో విద్యుత్ శాఖ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. దీంతో సుమారు రూ.50,000 విలువగల ఆవును నష్టపోయానని తెలిపారు తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరారు.

# సీతారాముల కళ్యాణానికి ముస్తాభైన రామాలయం





**నాగిరెడ్డిపేట్ ఏప్రిల్ 4(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరగబోతుంది. శ్రీ సీతారాముల కళ్యాణం కోసం రామాలయం అంగరంగ వైభవంగా ముస్తాభైంది.సీతారాముల కళ్యాణ వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం జరగబోయే స్వామివారి కళ్యాణానికి మండలలంలోని చుట్టూప్రక్కల ప్రజలే కాకా ఇతర మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి కళ్యాణాన్ని తిలకిస్తారు. రామాలయం వ్యవస్థాపకుడు ఆలయ ధర్మకర్త మొలుగు అంజయ్య గుప్త ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాములు కళ్యాణం వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా రామాలయం నుండి సీతారాముల ఉత్సవ మూర్తులను పల్లకిలో మండల కేందంలోని ప్రధాన విధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి 10 గంటలకు స్వస్తి పుణ్యహ వాచనం అనంతరం వేదామూర్తులైన బ్రహ్మణోత్తముల వేద మంత్రాల మధ్య కళ్యాణం నిర్వహిస్తారు.ఆదివారం నిర్వహించే సీతారాముల కళ్యాణం కోసం భక్తుల సౌకర్యార్థం మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదలు స్వీకరించాలని వారు కోరారు.

## అడిషనల్ డీఎస్పీగా బాన్సువాడకు చెందిన మంత్రి సుదర్శన్





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 04.** బాన్సువాడ వాస్తవ్యులు మంత్రి సుదర్శన్ అడిషనల్ డీఎస్పీగా పదోన్నతి బాన్సువాడ కు చెందిన కీర్తిశేషులు మంత్రి నర్సింలు కుమారుడు మరియు సాయి కీర్తి కాలేజ్ మంత్రి మధు మనోజ్ సహోదరులు ఇటీవల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందారు బాన్సువాడ పట్టణానికి చెందిన మంత్రి సుదర్శన్ ని శుక్రవారం శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు బాన్సువాడ పట్టణ కామారెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖలీక్ అలీబిన్ అబ్దుల్లా మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ మహ్మద్ ఏ జాజ్ డాక్టర్ సంతోష్ రెడ్డి డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ నార్లనంద కిషోర్ బుల్లెట్ రాజు జంగం శ్రీనివాస్ అర్థం శేఖర్ బోడ భాస్కర్ సిద్ధంశెట్టి శివరాజులు ముదిగొండ బాలరాజు పద్మశాలి సంఘం నాయకులు బాన్సువాడ పట్టణ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

### వ్యవసాయ సలహాదారు పోచారం






**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 04.** బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు రేషన్ షాప్ ల వద్ద తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి నసురుల్లాబాద్ మండల పరిధిలోని అంకోల్ క్యాంప్ రేషన్ షాప్ నం.2914004 వద్ద మరియు బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలో రేషన్ షాప్ నం. 2905009 వద్ద కార్డుదారులకు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి నసురుల్లాబాద్ బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పట్టణాల్లో రేషన్ కార్డుల పరిశీలన వార్డ్ ఆఫీసర్స్ చేయాలి



**కామారెడ్డి ప్రజా జ్యోతి టౌన్ ఏప్రిల్ 04** పట్టణాల్లో రేషన్ కార్డుల పరిశీలన వార్డ్ ఆఫీసర్స్ చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం జిల్లాలో మున్సిపల్ కమిషనర్ల సమావేశం జరిగింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను గ్రామీణ ప్రాంతంలో పంచాయతీ కార్యదర్శులు పరిశీలన చేయాలని, మీ సేవా ద్వారా వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ సిబ్బంది పరిశీలన చేయాలన్నారు. కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# మైమరపిస్తున్న 'కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మ'

## జె.జె.సి.పి. బాబూ రావు రీసెర్చ్ స్కాలర్






**రామారెడ్డి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24 వ మహాసభలు ఈ నెల 2 నుండి 6 వరకు మధురైలో జరుగుతున్న తరుణంలో ప్రపంచవ్యాప్తంగా ఆయా కమ్యూనిస్ట్ నాయకుల కృషిని సూచిస్తూ వివిధ ప్రదేశాలలో ఆయా నాయకుల విగ్రహాలను ప్రతిష్టించడం మరియు పోస్టర్లను ప్రదర్శింపబడడం తద్వారా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయా కమ్యూనిస్ట్ పార్టీల మహాసభలలో సర్వసాధారణంగా కార్ల్ మార్క్స్, లెనిన్, ఫ్రెడరిక్ ఎంగెల్స్, జోసెఫ్ స్టాలిన్ వంటి తదితర కమ్యూనిస్ట్ నాయకుల భారీ చిత్రాలను ప్రదర్శిస్తారు. అయితే ఈ భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24 వ మహాసభల సందర్భంగా రూపొందింపబడ్డ 'కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకట్టుకుంటూ మహా సభలకు మరింతగా వన్నె చేకూరుస్తూనే ఉంది' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

### పెట్టుబడిదారీ విధానాన్ని ఎదుర్కొంటూ....!

ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న అన్యాయాలు మరియు పోరాటాలను తొలగించడానికి కృషి చేసిన తోటి మానవుడిగా కార్ల్ మార్క్స్‌ను సందర్శకులకు పరిచయం చేసే సదుద్దేశంతో రూపొందింపబడిన 'కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మ' ఈ మహాసభల సందర్భంగా విశేష ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. 'కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో' కరపత్రాన్ని పట్టుకుని కుర్చీపై కూర్చున్న కార్ల్ మార్క్స్ యొక్క నిలువెత్తు విగ్రహాన్ని మహాసభల ప్రాంగణంలోని సెల్ఫీ పాయింట్ వద్ద ప్రతిష్టించడం భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24 వ మహాసభలకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. నాయకుడి దగ్గర ఉంచే టేబుల్‌పై కార్ల్ మార్క్స్ తన కాలంలో పట్టుకున్న కరపత్రాన్ని పోలి ఉండే భౌతిక కరపత్రాలను కూడా అందుబాటులో ఉంచడం అనేది ఈ విగ్రహానికి మరింతగా వన్నె తెచ్చిపెట్టింది. నాయకుడితో (కార్ల్ మార్క్స్ ) పాటు ఫోటోలు తీసుకోవాలనుకునే కార్యకర్తలు అక్కడ టేబుల్‌పై ఉంచే ఒక కరపత్రాన్ని కూడా ఎంచుకునే వెసులుబాటును కలిగి ఉండడం నిజంగా అత్యద్భుతంగా ఉంది అని చెప్పవచ్చు.

### 'మార్క్సిస్ట్ పార్టీ కార్యక్రమం..!

మొత్తం ఒకే ఒక వ్యక్తి, ప్రపంచ కార్మిక తాత్విక శక్తి అయిన కార్ల్ మార్క్స్ కృషిపై ఆధారపడి ఉంది. అందువలన విగ్రహం వాస్తవికంగా మరియు ప్రజలకు దగ్గరగా ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. అందుకు అనుగుణంగానే ఈ కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మను ( విగ్రహాన్ని ) అత్యద్భుతంగా రూపొందించాను' అని ప్రముఖ చిత్రకారుడు మరియు కళాకారుడు వి.శరణ్ రాజ్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. 'అన్ని శ్రమలు ఏకమవుతాయి' అనే పదాలు కరపత్రంపై ముద్రించబడి ఉండడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మను సునిశితంగా పరిశీలిస్తే 'నాయకుడు ( కార్ల్ మార్క్స్ ) అనుభవించిన భావోద్వేగాలను తిరిగి రేకెత్తిస్తాయి' అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఈ విగ్రహానికి ప్రాణం పోయడానికి ఫైబర్‌గ్లాస్ పదార్థాన్ని వినియోగించినట్లు చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఆ మైనపు బొమ్మని 'నిజంగా కార్ల్ మార్క్స్' అనే రీతిగా కళాకారుడు వి.శరణ్ రాజ్ రూపొందించడం ఆయనలోని కళా ప్రతిభకు తార్కాణంగా నిలుస్తుంది. అంతిమంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24 వ మహాసభల సందర్భంగా రూపొందింపబడిన కష్టజీవుల తత్వవేత్త కార్ల్ మార్క్స్ మైనపు బొమ్మ చూపరులను ఎంతగానో ఆకట్టుకొని నిజమైన కార్ల్ మార్క్స్ గాను మైమరపింపజేస్తూ 'గతం – వర్తమానంల మధ్య సాగే నిరంతర సంఘర్షణలకు ప్రతీకగా నిలిచింది'అని చెప్పవచ్చు.





## అణగారిన వర్గాల ఆశాజ్యోతి
# బాబు జగ్జీవన్ రావు జయంతి

### జంగం లింగం బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు

**రామారెడ్డి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజ కీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్. జగ్జీవన్ బిహార్‌లోని షాబాద్ జిల్లా చాంద్వా గ్రామంలో 1908 ఏప్రిల్ 5న శోభిరామ్, బసంతి దేవిలకు జన్మించారు. ఆయన చదువుకున్న పాఠశాలలోనే మొదటిసారిగా అంటరానితనాన్ని అనుభవిం చాడు. పాఠశాలలో విద్యార్థుల కోసం మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ రెండు కడవలపై 'హిందూ పానీ', 'ముస్లిం పానీ' అని రాసి ఉంచేవారు. అయితే జగ్జీవన్ రామ్ హిందూ పానీలో మంచినీరు తాగారని హిందూ విద్యార్థులు ఆ కుండలోని నీరు త్రాగేవారు కాదు. ఈ ఉదంతంతో ఆగ్రహించిన బాబు ఒక రాయి విసిరి ఆ కుండను ముక్కముక్కలు చేశాడు. అప్పుడు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు 'హరిజన పానీ' అనే మరో కుండను ఏర్పాటుచేశాడు. జగ్జీవన్ రామ్ ఆ కుండని కూడా పగులకొట్టాడు. ఇక చేసేదేమీలేక ఆ పాఠశాల వారు ఒకే కుండను ఏర్పాటుచేశారు. ఈ సంఘటనలో జగ్జీవన్ రామ్ గెలిచినా ఆయన గుండె ఆవేదనతోనూ, కోపంతోనూ నిండిపోయింది. ఆ అనుభవాలే ఆయన దళిత జనుల జాగృతివైపు ముందుకు సాగడానికి ప్రేరణనిచ్చాయి. జగ్జీవన్ రామ్ జీవిత కాలంలో ఎన్నో అవమానాలు, ఆటంకాలు ఎదుర్కొని సమాజాన్ని ప్రభావితం చేయగలిగారు. అంతటి కష్టకాలంలో కేవలం 27 ఏళ్ల వయస్సులోనే శాసన మండలి సభ్యునిగా ఎన్నిక కావడం ఆయనకే చెల్లింది. 52 ఏళ్లపాటు పార్లమెంటును ఏలిన మహా అనుభవ శీలి. వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వేశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన సేవలు అనిర్వచనీయం. విద్యార్థి దశలోనే గాంధీజీ అహింసా మార్గానికి ఆకర్షితుడు అయి 1930లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ పోలీసులను ఎదిరించి లాఠీ దెబ్బలకు బెదరకుండా నిలబడ్డ నాటి స్వాతంత్ర్య సమరయోధుడు. వివక్షను ఎదుర్కొంటూ ఉపప్రధాని స్థాయికి రావడం జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన 1986 జూలై 6న పరమపదించారు. దళితుల హక్కులను రాజ్యాం గంలో అంబేడ్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలుచేయడానికి జగ్జీవన్‌రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిది. అలాగే తెలం గాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ఆయన వారసురాలు మీరాకుమార్ పార్లమెంటులో నిర్వహించిన పాత్ర సైతం ఎంతో గొప్పది. అవమానాలు, ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న నిజమైన దేశ నాయకుడు జగ్జీవన్‌రామ్.







# లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రం ఆవిష్కరణ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4.** ఆదిలాబాద్ జిల్లాలో ఏప్రిల్ 14 న ప్రారంభమయ్యే లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 న నిర్వహించే ఈ రథయాత్రకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఆవిష్కరించి మాట్లాడారు. ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజు చేపట్టిన ఈ లక్ష కిలోమీటర్ల రథ యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సి ఎస్టి అణగారిన వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని కలిగించి రాజ్యాధికారాన్ని స్థాపించడమే ధ్యేయంగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ బోలేశ్వర్,జిల్లా నాయకులు రాజశేఖర్, రాజు, శివరామకృష్ణ లు పాల్గొన్నారు.



# శివాలయానికి విరాళం

### గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్

**రామారెడ్డి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో శివాలయానికి రాతి దర్వాజను విరాళంగా బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్లేష్ లావణ్య దంపతులు శుక్రవారం విరాళం అందజేశారు. శివాలయానికి ప్రస్తుతం ఉన్న గుమ్మం దర్వాజా శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులందరూ సమావేశమై విరాళాలు ఇవ్వాలని కోరగా స్వచ్ఛందంగా ముందుకొచ్చిన బిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్ లావణ్య



దంపతులు దర్వాజకయ్య ఖర్చు భరిస్తామని ముందుకొచ్చారు. దాని తయారు చేయడానికి అవసరమైన డబ్బులు గ్రామ అభివృద్ధి కమిటీ కి అందజేశారు. అధ్యక్షులు పెద్ద మల్లేష్ ,వి. నరసయ్య, మర్రి ప్రభాకర్, మర్రి అంజయ్య, ఎం. శ్రీను, వీళ్లకు అందజేయడం జరిగింది. తమ తల్లిదండ్రులు రెడ్డి చిన్న బీరయ్య, తల్లి రాజవ్వ మేరక మేరకు తాను విరాళం ఇస్తున్నానని రెడ్డి లావణ్య మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లావణ్య రెడ్డి మల్లేష్ ని అభినందించారు. అంతే కాకుండా మీ కుటుంబానికి శివుని ఆశీస్సులు ఉంటాయని గ్రామ విడిసి కమిటీ మెంబర్స్, గ్రామ పెద్దలు, పూజారులు, అభినందించారు.

# ముగిసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల శిక్షణ




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4.** ఈనెల 3,4 తేదీలలో రెండు రోజులు పీఎం శ్రీ చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల లో కామారెడ్డి జిల్లాలో నూతనంగా ఎంపికై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ కోర్సు డైరెక్టర్ కే సాయి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, హైదరాబాద్ వారి సూచనల మేరకు ప్రధానోపాధ్యాయులకు పాఠశాల నాయకత్వ లక్షణాలు, బోధన అభ్యసన నవకల్పనలు, లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం నిర్వహణలో మార్గదర్శకాలు, పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా గా మార్చడంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర వంటి అంశాలతో శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసిందరూ. పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని పాఠశాల పటిష్టతకు ఉపాధ్యాయులతో కలిసి ముందుకెళ్లాల్సిన అవసరము ఎంతైనా ఉందని, శిక్షణకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు మంచి అనుభవం ఉన్న వారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా శ్రీనాథ్, వెంకటరమణ, వెంకటేశం, లోకేశ్వర్, విజయ్ కుమార్లు వ్యవహరించి శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

# ధ్వజస్తంభం ప్రతిష్టాపన



**రామారెడ్డి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో అతి పవిత్రమైన పురాతన ఉభయ ఆలయాలు సీతారామచంద్ర రాజరాజేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఆలయంలో శుక్రవారం నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టాపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయంగా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

## వివరాలు వెల్లడించిన సీపీ సాయిచైతన్య




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** యువకులను టార్గెట్ గా చేసుకొని బెట్టింగ్ యాప్ లు నడుపుతున్న క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన వారు బెట్టింగ్ లు నిర్వహిస్తుండగా ఇక్కడి వారు ఏజెంట్లు, సబ్ ఏజెంట్లుగా పని చేస్తున్నారని, నిజామాబాద్, ఆర్మూర్ లో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్టు చేయగా, తొమ్మిది మంది పరారీలో ఉన్నారని సీపీ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భారతీరాణి కాలనీలో ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు నార్త్ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ అంజయ్య, ఐదో టౌన్ ఎస్సైలు గంగాధర్, లక్ష్మయ్య సిబ్బందితో కలిసి దాడి చేశారు. తన ఇంటి వద్దే సెల్ ఫోన్ లలో బెట్టింగ్ నిర్వహిస్తున్న షేక్ ముజీబ్ అహ్మద్ తోపాటు షేక్ నదీం, షేక్ జునైద్, షేక్ రెహాన్ లను అదుపులోకి తీసుకున్నారు. సాలూరాకు చెందిన షకీల్, నిజామాబాద్ ఆటోనగర్ కుచెందిన షేక్ నజీబ్, మహారాష్ట్రలోని ధర్మాబాద్ కు చెందిన సచిన్, ఆరెంజ్ ట్రావెల్స్ లో పనిచేసే నిజామాబాద్ కు చెందిన రమేశ్ పరారీలో ఉన్నారు. ఏ1గా ఉన్న షేక్ ముజీబ్ అహ్మద్ పై గతంలో గేమింగ్ చట్టం ప్రకారం కేసులున్నట్లు సీపీ తెలిపారు. ఆర్మూర్ లో ఏసీపీ వెంకటేశ్వర్రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సై మహేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి బెట్టింగ్ ఆడుతున్న గట్టడి వద్ద గౌతమ్, దయాల్ సునీల్ , జాజు రంజిత్ లని అరెస్టు చేశారు. గట్టడి శ్రీకాంత్ తోపాటు హర్యానాకు చెందిన విపుల్ మంగ్, మహారాష్ట్రకు చెందిన బంటు పలాస్, బబ్లూ ఠాకూర్, వినాయక్ పరారీలో ఉన్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో పట్టుబడిన వారి నుంచి పోలీసులు నగదు, సెల్ ఫోన్ లు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్, ఆర్మూర్ లో పట్టుబడిన వారిని పోలీసులు విచారించగా బెట్టింగ్ మూలాలు మహారాష్ట్రలో ఉన్నట్లు తేలింది. అక్కడి వారే స్థానికులను ఏజెంట్లుగా, సబ్ ఏజెంట్లుగా నియమించుకుని యువతను బెట్టింగ్ ఊబిలోకి దింపుతున్నారని, ఇప్పటి వరకు 1200 మంది యువత యూజర్ ఐడీలు, పాస్ వర్డ్ లు పొందినట్లు తెలిసింది. నాందేడ్ జిల్లా ధర్మాబాద్ కు చెందిన సచిన్ అనే వ్యక్తి క్రికెట్ బెట్టింగ్ కు మాస్టర్ గా ఉండగా, అతనిపైన మరోవ్యక్తి సూపర్ మాస్టర్ గా ఉన్నాడని, మాస్టర్ కింద బుకీ గా ఉండాలని నిజామాబాద్ నగరానికి చెందిన పలువురికి యూజర్ ఐడీలు పాస్ వర్డ్ లు ఇచ్చినట్లు సీపీ తెలిపారు. నేరస్థులను పట్టుకోవడంలో కృషి చేసిన ఆర్మూర్ సి.ఐ పి. సత్యనారాయణ,టాస్క్ ఫోర్స్ సిఐ అంజయ్య,నిజామాబాద్, ఆర్మూర్ ఎస్.ఐలు, ఆర్మూర్ పోలీసు సిబ్బంది, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య రివార్డులు ఇచ్చి అభినందించారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4.** కామారెడ్డి పట్టణానికి చెందిన 64 మంది సీఎంఆర్ఎఫ్ మరియు 36 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్దిదారులకు మరియు కామారెడ్డి మండలానికి చెందిన 20 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులు కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది.




## నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసమే కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 4.** నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసమే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. నిరుపేద మహిళా కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వాలు చెక్కుల పంపిణీ కార్యక్రమం ద్వారా వారికి కొంతైనా భరోసాయిస్తుందని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ, రాజంపేట, బిబిపేట్, పాల్వంచ, మాచారెడ్డి, కామారెడ్డి మండలాల్లో కళ్యాణ లక్ష్మి,, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

**రామారెడ్డి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని రామారెడ్డి మండలానికి చెందిన 18 మంది కి సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు అన్నారం లోని రైతు వేదిక లో చెక్కులు పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల తాసిల్దార్ ఉమలత, ఎంపీడీవో తిరుపతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికాంత్, అన్నారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాగర్ గౌడ్, అగ్రికల్చర్ ఏఈఓ శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మోత్కుల సాయిరాం గౌడ్, బిజెపి మండల జనరల్ సెక్రెటరీ శేఖర్, అన్నారం బిజెపి గ్రామ అధ్యక్షులు పిప్పర నరేష్, మద్దికుంట గ్రామ అధ్యక్షులు ముత్యాల రాజు, బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.